


11లో

## క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించాలి

- మహిళలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు: ఎంపీ డీకే అరుణ
- ప్రారంభ దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్సకు అవకాశం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

03 గురువారం సెప్టెంబర్, 2026 పేజీలు:15




# హామీలు 420.. పాలన మాత్రం జీరో:

## కాంగ్రెస్‌పై శ్రీనివాస్‌గౌడ్ ఫైర్



- వెయ్యి రోజుల దగా పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి
- హామీల అమలులో విఫలం.. ప్రజలు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందుల్లో: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో**

కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రతిబింబించేలా 420 అడుగుల భారీ బ్యానర్‌ను ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను మరిచిపోయిందని శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ప్రభుత్వ తీరుపై ఉద్యోగులు సైతం ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు బకాయి పడిందని విమర్శించారు.ప్రభుత్వం విడుదల చేసిన వెయ్యి రోజుల పాలన ప్రకటనలో కొందరు కాంగ్రెస్ నేతలు గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావించి ఉంటే బాగుండేదని అన్నారు.

మిగతా 2 లో

# హామీలు 420.. పాలన మాత్రం జీరో: కాంగ్రెస్‌పై శ్రీనివాస్‌గౌడ్ ఫైర్"

- "వెయ్యి రోజుల దగా పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారు"
- కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి
- హామీల అమలులో విఫలం.. ప్రజలు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందుల్లో: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రతిబింబించేలా 420 అడుగుల భారీ బ్యానర్‌ను ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను మరిచిపోయిందని శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ప్రభుత్వ తీరుపై ఉద్యోగులు సైతం ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు బకాయి పడిందని విమర్శించారు.ప్రభుత్వం విడుదల చేసిన వెయ్యి రోజుల పాలన ప్రకటనలో కొందరు కాంగ్రెస్ నేతలు గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావించి ఉంటే బాగుండేదని అన్నారు. చిన్నారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, కొండా సురేఖ తదితర ఎమ్మెల్యేలు గతంలో చేసిన వ్యాఖ్యలపై కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు సమస్యలతో ఇబ్బందులు

మొదటిపేజీ తరువాయి

పడుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. రైతులు, వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు సహా ఏ వర్గాన్నీ పట్టించుకోకుండా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు భూములను సైతం 22-ఏ జాబితాలో చేర్చారని ఆయన ఆరోపిస్తూ, వాటిని తిరిగి జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు క్షమాపణ చెప్పి 22-ఏ సమస్యను పరిష్కరించాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీరుపైనా శ్రీనివాస్‌గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే బాధిత ప్రజల పక్షాన నిలబడి చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇవ్వబోమని కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగ నియామకాలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చడంతో పాటు పెంచుతామని హామీ ఇచ్చిన పెన్షన్లను అమలు చేయాలని కోరారు. గీత కార్మికులు, నేతన్నలు, యాదవులు, రజకులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలిస్తున్నారని శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. నికర జలాల విషయంలో ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. కృష్ణా బేసిన్‌లో ఉన్న ప్రాంతాలకు సాగునీరు అందకపోగా, పెన్నా పరిధిలోని ప్రాంతాలకు కృష్ణా జలాలను అందిస్తున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని రిజర్వాయర్లను నింపి రైతులకు సాగునీరు అందిస్తామని శ్రీనివాస్‌గౌడ్ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఉద్యమాలను కొనసాగిస్తుందని తెలిపారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ ప్రతిభ కనపర్చాలి

## -మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనపర్చాలని నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునీద్ర కుమార్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం,నాయకత్వం లక్షణాలను పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కురుమయ్య,తదితరులు పాల్గొన్నారు.



# పేకాట రాయుళ్లు అరెస్ట్...

**మాగనూర్, సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి)**

మాగనూరు మండలం గజరందొడ్డి శివారులో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, మాగనూరు పోలీసులు సంయుక్తంగా దాడి చేసి 9 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.46,400 నగదు, 11 సెల్‌ఫోన్లు, 5 బైక్‌లు, 104 పేకముక్కలను స్వాధీనం చేసుకుని, గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు..



# మహిళలు,బాలికలకు షీ-టీమ్ భద్రత

## - విద్యా సంస్థలు,రద్దీ ప్రదేశాల్లో షీ-టీమ్స్ నిఘా

## - జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)**



నాగర్క ర్నూల్ జిల్లా లో మహిళలు,బాలికలకు విద్యార్థినులు,విద్యా సంస్థలు,బస్టాండ్లు,రద్దీ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో షీ-టీమ్ లు సివిల్ డ్రస్‌లో నిరంతర నిఘా ఏర్పాటు చేసి వేధించే వ్యక్తులపై చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలిపారు.మహిళలు,బాలికలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా జిల్లా షీ టీమ్ నంబర్:8712657676 కు లేదా డయల్ 112 కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.ఆగస్టు నెలలో జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలు,విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపు లోకి తీసుకొని,తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు.ఆగస్ట్ నెలలో మొత్తం 07 ఫిర్యాదులు,02 ఎఫ్.ఐ.ఆర్,05 కౌన్సెలింగ్ లు,18 అవగాహన కార్యక్రమాలు,60 హాట్‌స్పాట్ విజిట్లు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు,మహిళలకు,ప్రజలకు మహిళా భద్రత,బాలల రక్షణ,సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా  జిల్లాలోని షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలు,ప్రభుత్వ పాఠశాలలు,మోడల్ స్కూళ్లు,రెసిడెన్షియల్ పాఠశాలలు,కేజీబీవీ ల్లో విద్యార్థినీ,విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పోక్సో యాక్ట్,షీ టీమ్స్,యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ త దితర అంశాలపై నిరంతరఅవగాహన కల్పిస్తున్నాయని,మహిళలు,బాలికల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,మహిళలు,బాలబాలికలు,విద్యార్థినీ విద్యార్థులకు రక్షణగా ఉంటూ సేవలు అందిస్తున్నామని,మహిళలు,బాలికలు వేధింపులకు గురైతే షీ టీమ్ నంబర్: 8712657676 కు ఫిర్యాదు చేయాలని,ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అత్యవసర పరిస్థితులలో డయల్ 112 కు కాల్ చేసి సహాయం పొందాలని ఎస్పీ తె లిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన జిల్లేడుదీన్నే సర్పంచ్ జి.సువర్ణ వెంకటేష్ రెడ్డి

**గద్వాల ప్రజా జ్యోతి**

**సెప్టెంబర్ 02:**

గురువారం రోజు ఇందిరమ్మ ఇళ్లు కు భూమి పూజ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లేడుదీన్నే లో మంజూరైన లబ్ధిదారుల ఇంటీ నిర్మాణ పనులకు సర్పంచ్ జి.సువర్ణ వెంకటేశ్వరెడ్డి భూమిపూజ చేశారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ,ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం విడతల వారిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు.నూతనంగా మంజూరు అయినా మరియమ్మ,బుడుగా జంగం జమ్మక్క,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంను పంచాయతీ కార్యదర్శి అశోక్ తో కలిసి బుధవారం ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని బిల్లులు తీసుకోవాలని ఆమె ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను కోరారు.





# చేయూత పెన్షన్ దారులకు మరో అవకాశం

## - దరఖాస్తు గడువు పొడిగించిన ప్రభుత్వం

## - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)**




తెలంగాణ రాష్ట్రంలో చేయూత సామాజిక భద్రతా పింఛన్లకు దరఖాస్తు చేసుకునే అర్హులైన వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్ ఒ ప్రకటనలో తెలి పారు.దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 15 వరకుపాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గీత కార్మికులు,వితంతువులు,ఒంటరి మహిళలు,దివ్యాంగులు,చేనేత కార్మికులు ఇతర అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామ న్నారు.

# 420 అడుగుల భారీ ప్లెక్సీతో గద్వాలలో బీఆర్ఎస్ ర్యాలీ కృష్ణవేణి చౌక్‌లో ధర్నా

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 02**

:గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో బుధవారం కృష్ణారెడ్డి బంగుల నుండి కృష్ణవేణి చౌక్ వరకు 420 అడుగుల ఫ్లెక్సితో టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భారీ ర్యాలీ చేయడం జరిగింది.అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఏవేవి అయితే హామీలు ఇచ్చినారో అవన్నీ కూడా ఏవి కూడా నెరవేర్చలేదని.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కూడా1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

## - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

## - జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**గద్వాల,సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ, పరశురామస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ పోస్టర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో, సీనియర్ నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేశారు.కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల వివరాలను కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నడిగడ్డ ఇలవేల్పుగా పేరొందిన జమ్ములమ్మ అమ్మవారి దర్శనానికి కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ప్రతి సంవత్సరం జనవరి నుంచి జూన్ వరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు.గత ఏడాది శ్రావణమాసం చివరి మంగళవారం జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించామని,ఈ ఏడాది కూడా అదే విధంగా అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించాలని సూచించారు.కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు,అసౌకర్యాలు కలగకుండా తాగునీరు,పారిశుద్ధ్యం, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీకి సూచించారు.దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

**కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు:**

సెప్టెంబర్ 7,సోమవారం:ఉదయం 8 గంటలకు ధ్వజారోహణం.సాయంత్రం 5 గంటలకు జమ్మిచేడు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి ఎదురుకోళ్లు.సెప్టెంబర్ 8,మంగళవారం:మధ్యాహ్నం 12.15 గంటలకు శ్రీ జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం.సాయంత్రం 5 గంటలకు పల్లకి సేవ. సెప్టెంబర్ 9,బుధవారం:ఉదయం 8 గంటలకు ధ్వజావరోహణం. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు,సీనియర్ నాయకుడు చెన్నయ్య,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకట్రాములు,ఈవో పురంధర్,జిల్లా వైద్య ఆరోగ్య విభాగం డీసీసీ అధ్యక్షుడు నర్సింగరావు,మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ అభిలాష్,నాయకులు అజయ్,వెంకటేశ్వర్‌రెడ్డి,రాముడు,నాగన్న,రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గద్వాలపూడూరు,గోపాల్దిన్నె,పెద్దదిన్నె గ్రామాలకు బస్సు సౌకర్యం

## - బస్సు సౌకర్యం కల్పించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకుడు చెన్నయ్య

## - 40 రోజుల కృషికి ఫలితం..బస్సును ప్రారంభించిన కాంతమ్మ,చెన్నయ్య

**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 02:**

గద్వాల నుంచి పూడూరు,గోపాల్దిన్నె,పెద్దదిన్నె తదితర గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడంతో గ్రామస్థుల్లో హర్షం వ్యక్తమైంది. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పూడూరు చెన్నయ్య 40 రోజులుగా ఆర్టీసీ డిపో మేనేజర్‌తో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించేందుకు చేసిన కృషి ఫలించింది.బుధవారం పూడూరు గ్రామానికి బస్సు చేరుకోగా గ్రామంలో ప్రార్థన,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం బస్సు డ్రైవర్,కండక్టర్‌లను ఘనంగా సన్మానించి బస్సు సర్వీసును ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని పూడూరు గ్రామ సర్పంచ్ బుజ్జన్న సతీమణి కాంతమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు చెన్నయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ,గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.గురువారం నుంచి ఉదయం 7 గంటల నుంచి 7:30 గంటల మధ్య గద్వాల నుంచి బయలుదేరి వీరాపురం, ఎర్రవల్లి,పూడూరు, గోపాల్దిన్నె,పెద్దదిన్నె, ఎం.ఆర్.చెరువు గ్రామాల మీదుగా బస్సు నడుస్తుందని తెలిపారు.సాయంత్రం 5 గంటలకు గద్వాల నుంచి బస్సు బయలుదేరుతుందని,మహిళలు,విద్యార్థులు,ఉద్యోగులు,రైతులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బస్సు సౌకర్యం కల్పించేందుకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అధికారులతో మాట్లాడి సహకరించినందుకు పూడూరు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే సూచనల మేరకు వెంటనే స్పందించి బస్సు సౌకర్యంకల్పించేందుకు సహకరించిన డిపో మేనేజర్ శ్రీధర్‌కు కూడా ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా గ్రామాల రహదారుల్లో ఉన్న గుంతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మట్టి వేసి బస్సు రాకపోకలకు సహకరించిన ఆయా గ్రామాల సర్పంచ్‌లకు చెన్నయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పూడూరు చెన్నయ్య,గ్రామ సర్పంచ్ సతీమణి కాంతమ్మ,గ్రామ సెక్రెటరీ ఆంజనేయులు గ్రామ డీలర్ వెంకట రాముడు,పాస్టర్ ఏసన్న పెద్దలు యాకోబు,సుధాకర్,శీను రెడ్డి,మహిళలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





# వైఎస్సార్‌కు ఘన నివాళులు

**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 02:**

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ,వర్ధంతి కార్యక్రమం.ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టీ.నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఎర్రవల్లి మండల కేంద్రంలో ఘనంగా వైయస్ చిత్రపటానికి పూలమాల వేసి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ,పేదలు,రైతులు,బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన సేవలను బట్టి నాయకులు స్మరించుకోవడం జరిగింది.అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజులు - 1000 అబద్ధాలు

**కృష్ణా సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయింది. కానీ ప్రభుత్వ పాలనా పూర్తిగా వైఫల్యం చెందిందని మండల బీజేపీ అధ్యక్షులు నల్లె నర్సప్ప& బీజేవైఎం అధ్యక్షులు వొట్టేవోళ్ళ సురేష్ ఆద్వర్యంలో నిర్వహించిన ప్రెస్మీట్ లో వారు ప్రభుత్వ లోపాలను ఎండగట్టారు. మహాలక్ష్మి పథకం తో నెలకు 2500, సిలిండర్ 500 అని చెప్పి అర్హులైన ప్రతీ మహిళకు 83000 నష్టం వాటిల్లిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు అన్నారు, అర్హులెందరో మినహాయించబడ్డారని, ఇవాళ మనం గుర్తుంచుకోవాల్సింది ఒకటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటింది. రైతు భరోసా పదివేల నుంచి 15 వేల వరకు పెంచుతామన్నారు కానీ అమలు కాలేదు, ఆసరా పెన్షన్లు 2000–4000 కే దివ్యాంగులకు 4016–6000 పెంచుతామన్నారు ఇంకా తెల్ల పేపర్ పైనే ఉంది, రుణమాఫీ ద్వారా నిజమైన వ్యవసాయ రుణభారం 39500 ఓట్లు ఉంటే 18 వేల కోట్లే మాఫీ చేశారు. భూమిలేని రైతులకు 12000 ఇస్తామన్నారు జరగలేదు, బోనస్ 500 కూడా కేవలం కొన్ని రకాల కు మాత్రమే పరిమితం చేశారు. లక్ష జాబ్ క్యాలెండర్ అసెంబ్లీలో ప్రకటించి 70 వేల పోస్టులు నింపామంటున్నారు.కానీ లెక్క తప్పిందిని మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప ప్రభుత్వ అబద్ధపు హామీలను తీవ్రంగా విమర్శించారు. మండల బీజేవైఎం అధ్యక్షులు వొట్టేవోళ్ళ సురేష్ మాట్లాడుతూ.. ఈరోజు మనం ఒకటే గుర్తుంచుకోవాలని మనకు ఏమిచ్చింది? హామీల మోసం, వాగ్దానాల ఉల్లంఘన, పరిపాలన స్తంభించిపోయిందని అన్నారు. విద్య, యువతపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ ఫీజు రియంబర్స్మెంట్ 15 వేల కోట్లు విద్యార్థులకు బాకీ పడ్డారు. ఉద్యోగ భృతి 4 అమలు కాలేదు, క్యూర్ యాక్ట్ చట్టాలతో పేద మధ్యతరగతి ప్రజలపై అదనపు పన్నులు పెరుగుతాయని ఆరోపణలు ఉన్నాయన్నారు. హైడ్రా పేరుతో సామాన్యుల ఇల్లు కూల్చివేసి వంటి చర్యలు ప్రజా వ్యతిరేకంగా మారాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని సీఎం స్వయంగా చెప్పుకుని హామీలు అమలు చేయలేని స్థితిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసింది కాబట్టి ప్రతి ఒక్క యువత వాస్తవాలను ప్రజలకు తెలపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా పూర్తిగా వైఫల్యం చెందిందని కావున ప్రభుత్వ వైఫల్యాలను చూపుతూ భవిష్యత్తులో బీజేపీ తీవ్ర నిరసనలు చేపడుతుందని అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ అధ్యక్షులు న నర్సప్ప & బీజేవైఎం మండల అధ్యక్షులు వొట్టేవోళ్ళ సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర, సచిన్ భట్ట్ సీనియర్ నాయకులు నారాయణ్ భట్, డీకే కిష్టప్ప, అజిత్ దీక్షిత్ & బీజేవైఎం సభ్యులు సి ఆంజనేయులు బీజేపీ పాల్గొన్నారు. హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకుల దాడి అత్యంత అప్రజాస్వామీక, హేయమైన చర్య అని నల్లె నర్సప్ప తీవ్రంగా ఖండించారు. బీజేవైఎం అధ్యక్షులు వొట్టేవోళ్ళ సురేష్ మాట్లాడుతూ ఇది కేవలం కార్యాలయంపై దాడి కాదని ప్రజాస్వామ్యంపై, చట్ట బద్ధమైన రాజకీయ వ్యవస్థపై దాడిగా ఆయన అభివర్ణించారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని మండల బిజెపి మరియు బీజేవైఎం తరపున డిమాండ్ చేశారు.




# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

## - ప్రజా సంక్షేమ పథకాలతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు

**గద్వాల,సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 17వ,వర్ధంతి సందర్భంగా గద్వాల పాతబస్టాండ్,వైఎస్సార్ చౌక్‌లోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీజీఎస్ జీడీసీఎఫ్ఎల్ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 2004 నుంచి 2009 వరకు రెండు పర్యాయాలు పనిచేసిన వైఎస్సార్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు.రైతులకు ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ,ఇందిరమ్మ ఇళ్లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను అమలు చేసి లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు.పేదలు,రైతులు,బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషితో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రటరీ లక్ష్మన్న,అల్వాల్ రాజశేఖర్‌రెడ్డి,గోన్పాడు శ్రీనివాస్‌గౌడ్, డీటీడీసీ నర్సింహులు, జామిచేడు ఆనంద్,కృష్ణయ్యగౌడ్, ఆనంద్‌గౌడ్,లక్ష్మన్న,అయ్యప్ప,సతీష్,వెంకటన్న, జంగీర్,రఫీ మేస్త్రీ,కృష్ణ,రవి,తేజ,చిన్న,మదిలెట్టి,రామకృష్ణ,మలేష్ తదితర సీనియర్ నాయకులు,జిల్లా,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## - దివ్యాంగులకు అత్యవసర వైద్య సహాయం

**గద్వాల,సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాలో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హత కలిగిన దివ్యాంగులకు అత్యవసర వైద్య సహాయం అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.వెన్నెముక సంబంధిత సమస్యలు,రక్త మార్పిడి అవసరమయ్యే పరిస్థితులు,కండరాల క్షీణత,సికిల్ సెల్ అనీమియా,మంచానికే పరిమితమైన దివ్యాంగులు,హీమోఫీలియా తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హులు అత్యవసర వైద్యం,ఔషధాల కొనుగోలు,ఎస్కార్ట్/అటెండెంట్ సహాయం,ఇతర అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వ సహాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జీ–33 గదిలో ఉన్న మహిళా,శిశు,దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి పొందవచ్చని పేర్కొన్నారు.దరఖాస్తుతో పాటు సదరం సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధృవీకరణ పత్రం లేదా రేషన్ కార్డు,ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు.దరఖాస్తుదారుల వైద్య పరిస్థితిని సంబంధిత మెడికల్ బోర్డు ద్వారా మూల్యాంకనం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెడికల్ బోర్డు నివేదిక ఆధారంగా అర్హత కలిగిన వారికి ఆర్థిక సహాయం,అత్యవసర వైద్యం,ఔషధాల కొనుగోలు,ఎస్కార్ట్/అటెండెంట్ సహాయం తదితర అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని వివరించారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు.



# వైద్యులు,సిబ్బంది పనితీరు మెరుగుపడాలి

## - విద్యార్థులకు హెల్త్ కార్డులు అందించాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## - ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి





**గద్వాల,సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్య సిబ్బంది విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యశాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని,అవసరం లేకుండా ఇతర ఆసుపత్రులకు గర్భిణులను రెఫర్ చేయవద్దని సూచించారు.అలంపూర్ చౌరస్తా సమీపంలోని ఏరియా ఆసుపత్రిలో తగినంత వైద్య సిబ్బంది ఉన్నందున మెరుగైన వైద్య సేవలు అందించేలా నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా వైద్యాధికారులు తరచూ మెడికల్ ఆఫీసర్లతో సమావేశాలు నిర్వహించి వైద్య సేవల నాణ్యతను మెరుగుపరిచేలా దిశానిర్దేశం చేయాలని తెలిపారు.టీ-హబ్‌కు వివిధ వైద్య పరీక్షల శాంపిల్స్ పంపించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లాలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేయాలని,బీపీ,షుగర్ బాధితులను గుర్తించి అవసరమైన మందులు అందించాలని ఆదేశించారు.మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని,టీబీ బాధితులకు అందిస్తున్న పోషణ్ కిట్లను వారు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మలేరియా,డెంగీ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా విద్యాసంస్థల్లో విద్యార్థులకు తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులకు హెల్త్ కార్డులు అందించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి వారం రోజుల్లోగా సమర్పించాలని ఆయా పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి,ప్రోగ్రాం అధికారులు రాజు,రామచంద్రరావు,అస్గర్ అలీ,ప్రసూనరాణి,ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమంలోని వృద్దులకు మెనూ ప్రకారం ఆహారం ఇవ్వాలి

## - న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ నిహారిక

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ నిహారిక బిజినపల్లి మండల కేంద్రం లోని లూర్ధునగర్ లో గల ప్రశాంత నిలయం వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడి వారి యోగ క్షేమాలను తెలుసుకుని వారికి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అరా తీసి అనంతరం వారిచే పాటలు పాడించి  ఉత్సాహపరిచి జీవితంలో వృద్ధాప్య దశ చివరి దశ కాబట్టి అందరూ ఆహ్లాదకరంగా,సంతోషకరంగా ఉండాలి అని అన్నారు. ఏమైనా సహాయం కావాలంటే మా సంస్థ తరపున సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు,బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య,ప్రభుత్వ న్యాయవాది, సిస్టర్ రవికుమారి ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్ అభివృద్ధికి మరో చారిత్రాత్మక అధ్యాయం

## - రూ.603 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు శంకుస్థాపన

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**



మహబూబ్‌నగర్ పట్టణ అభివృద్ధిలో 2026 సంవత్సరం చారిత్రాత్మకంగా నిలిచిపోనుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి అన్నారు. నగర ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ  ప్రాజెక్టుకు రూ.603 కోట్ల భారీ నిధులతో శంకుస్థాపన జరగడం అభివృద్ధిలో కీలక మైలురాయిగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో మహబూబ్‌నగర్ నగరానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. యు జి డి ప్రాజెక్టు పూర్తయితే నగర పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని అన్నారు. మహబూబ్‌నగర్‌ను ఆధునిక, సుందరమైన నగరంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గుమ్మాల మమత, ముదిరాజ్, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మూఢా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్‌తో పాటు 60 డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులకు మిథున్ రెడ్డి అభినందనలు తెలిపారు. యు జి డి ప్రాజెక్టు కేవలం ఒక అభివృద్ధి పనికి సంబంధించిన శంకుస్థాపన మాత్రమే కాదని, మహబూబ్‌నగర్ భవిష్యత్తుకు వేసిన బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు. నగర సమగ్ర అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: ఎస్పీ టి.శ్రీనివాసరావు

## - జోగుళాంబ గద్వాల పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**గద్వాల,సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.ఎన్నికల ప్రక్రియను సక్రమంగా పూర్తి చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా బి.రఘుపతి నాయుడు,ఉపాధ్యక్షులుగా వి.ప్రదీప్ కుమార్,బి.చంద్రకాంత్,కార్యదర్శిగా టి.శేఖర్,సంయుక్త కార్యదర్శిగా ఎ.వై.ప్రసాద్, కోశాధికారిగా శివకుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.భీమేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగావై. జమ్మన్న,హనుమంతు,కె.దివ్యవాణి,జి. నాగమణి,బి.గజేంద్ర,డి. అంజనేయులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.పోలీస్ అసోసియేషన్ సిబ్బంది సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి వేదికగా పనిచేయాలని సూచించారు.అధికారులు, సిబ్బంది మధ్య పరస్పర సమన్వయాన్ని పెంపొందిస్తూ ప్రతి ఒక్కరి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని అన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొనే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అసోసియేషన్ చొరవ తీసుకోవాలని తెలిపారు.అదే సమయంలో పోలీస్ శాఖ క్రమశిక్షణ,ప్రతిష్టకు భంగం కలగకుండా నూతన కార్యవర్గం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.సిబ్బంది సమస్యల పరిష్కారం, సంక్షేమం,ఐక్యతను ప్రధాన లక్ష్యాలుగా నూతన కార్యవర్గం పనిచేయాలని ఎస్పీ, అదనపు ఎస్పీ ఆకాంక్షించారు.నూతన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ సిబ్బంది, అధికారుల మధ్య సమన్వయ వారధిగా నిలిచి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.



# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి:ఎంఈఓ జి.సురేష్

## - పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

**మల్దకల్,సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి):**

మల్దకల్ మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలకు సంబంధించిన ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నెలవారీ సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని పాఠశాలల వారీగా విద్యార్థుల నమోదు, విద్యా కార్యక్రమాల పురోగతి,పాఠశాలల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.డ్రాప్‌బాక్స్,విద్యార్థుల నమోదు లక్ష్యం,అపార్ నమోదు,ఆధార్ఎంబీయూ,ఎస్‌హెచ్‌వీఆర్,ప్రశస్త్,ఎఫ్ఆర్ఎస్,నమోదు లోటు, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ,ఏఎక్స్ఎల్,మధ్యాహ్న భోజన పథకం,విద్యార్థుల ప్రొఫైల్ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈఓ జి.సురేష్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు.విద్యార్థుల నమోదు పెంపు,అపార్ నమోదు,ఆధార్ఎంబీయూ ప్రక్రియ, ఎఫ్ఆర్ఎస్ హాజరు, ప్రాథమిక అక్షరాస్యతసంఖ్యాజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్),అభ్యసన మెరుగుదల కార్యక్రమం (ఎల్ఐపీ),ఏఎక్స్ఎల్,మధ్యాహ్న భోజన పథకం,విద్యార్థుల ప్రొఫైల్ తదితర అంశాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, నమోదు,విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ప్రభుత్వ విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.నరేష్, ప్రధానోపాధ్యాయులు రమేష్,ఓబులేష్,మల్దకల్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మండల వనరుల కేంద్రం సిబ్బంది విజయ్ (సీసీఓ),వెంకటేష్ (సీఆర్పీ), పరమన్న,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.






# అనారోగ్య బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి అండ

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో పంచాంగల్ తండా కుటుంబానికి ఆర్థిక సాయం

**గండీడ్ ప్రజా జ్యోతి:**

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ఖరీదైన చికిత్స పొందిన చేవెళ్ల నియోజకవర్గం గండీడ్ మండలం పంచాంగల్ తండాకు చెందిన అఖిల చౌహాన్ కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరైంది. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో ఈ సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు.స్థానిక బీజేపీ నాయకుల ద్వారా బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి, సీఎం సహాయనిధి మంజూరయ్యేలా ప్రత్యేకంగా కృషి చేశారు. ఈ మేరకు మంజూరైన చెక్కును ఎంపీ కార్యాలయంలో ఎంపీ వ్యక్తిగత సహాయకులు సుమన్ రెడ్డి, గండీడ్ మండల బీజేపీ నాయకులు ప్రభునాయక్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభునాయక్ మాట్లాడుతూ.. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి, సీఎం సహాయనిధి అందేలా కృషి చేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్న ఎంపీ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు కృష్ణ, కాశీనాథ్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ శుభాకాంక్షలు తెలిపారు.



# మంత్రి "జూపల్లి" స్వగ్రామంలో కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరిన నేతలు...

**చిన్నంబావి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు సొంత గ్రామమైన పెద్దదగడలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయ షాక్ తగిలింది.గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం.హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో పెద్దదగడ గ్రామపంచాయతీ రెండో వార్డు సభ్యురాలు కంచి జ్ఞానేశ్వరి, కరుణాకర్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,రాముడు, పురేందర్, రమేష్, మునీశ్వర్, వెంకటేష్‌గౌడ్, సుల్తాన్, శివశంకర్ తదితరులు ఉన్నారు.

### మంత్రి సొంత గ్రామం నుంచే మార్పు మొదలైంది

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం.హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు అధికారం అప్పగించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలును ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. "100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పారు. ఇప్పుడు 100 రోజులు కాదు.. దాదాపు 1000 రోజులు గడిచాయి. ఎన్ని హామీలు అమలు చేశారో ప్రభుత్వం ప్రజలకు చెప్పాలి. మంత్రి జూపల్లి సొంత గ్రామమైన పెద్దదగడ నుంచే మార్పు మొదలైంది. ఇది రాబోయే రాజకీయ మార్పుకు సంకేతం" అని అన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు పెద్దదగడ గ్రామాన్ని 100 రోజుల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

### "100 హామీలు కాదు.. ఒక్క పని చూపించండి"

పెద్దదగడ గ్రామంలో సీసీ రోడ్లు, ఇళ్లు, ఆలయ నిర్మాణం, రైతు వేదిక వంటి పలు అభివృద్ధి పనులు చేపడతామని హామీలు ఇచ్చారని, వాటిలో ఎన్ని పూర్తయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కరుణాకర్ డిమాండ్ చేశారు. "రచ్చకట్ట వద్ద నిలబడి 100 రోజుల్లో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మారుస్తానని చెప్పారు. ఇళ్లు ఇస్తానన్నారు.. సీసీ రోడ్లు వేస్తానన్నారు.. రైతు వేదిక తీసుకొస్తామన్నారు. 1000 రోజులు దాటినా హామీల అమలు కనిపించడం లేదు. ఇక కాంగ్రెస్ హామీలపై మాకు నమ్మకం లేదు" అని ఆయన అన్నారు.బీరం హర్షవర్ధన్‌రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావుకు సవాల్ విసిరారు. ప్రజలపై మీకు నిజమైన నమ్మకం ఉంటే మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి ప్రజల ముందుకు రండి. మీతో పాటు మా హర్షవర్ధన్‌రెడ్డి కూడా ప్రజల మధ్య నిలబడతారు. ప్రజలు ఎవరిని కోరుకుంటున్నారో తేల్చుకుందాం" అని అన్నారు.రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

### విద్యుత్, సాగునీటిపై ప్రభుత్వాన్ని నిలదీత

చిన్నంబావి మండలంలో విద్యుత్, సాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని హర్షవర్ధన్‌రెడ్డి ఆరోపించారు."బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అవసరమైన విద్యుత్ సదుపాయాల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, వైర్లు పెద్ద ఎత్తున అందించాం. ప్రస్తుతం రైతులు కరెంట్, సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. పంటలు వేసుకోలేని పరిస్థితి ఏర్పడింది" అని అన్నారు.చిన్నంబావి మండలం వరి ధాన్యం ఉత్పత్తిలో కీలక ప్రాంతమైనప్పటికీ రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గోపాల్‌దిన్నె నుంచి రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### "ఆరు గ్యారంటీలు.. వందల హామీలు.. ఎన్ని అమలు చేశారో చెప్పాలి"

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టి భయపెట్టడం సరికాదని, ప్రజా సమస్యలపై పోరాడే కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

**-జూపల్లి సొంతూరులో 'హామీల'పై హీట్.. బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు!**


**-100 రోజుల్లో హామీల అమలు అన్నారు.. 1000 రోజులు దాటినా అతీగతీ లేదు**





### పెద్దదగడ నుంచి కొల్లాపూర్ వరకు ప్రభంజనం

"పెద్దదగడలో మొదలైన మార్పు రేపు చిన్నంబావి మండలం మొత్తం విస్తరిస్తుంది. అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గంలో రాజకీయ ప్రభంజనంగా మారుతుంది. బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతాం" అని హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ శ్రీరామరక్షగా నిలుస్తుందని, రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలి

- ఫిర్యాదు అందిన వెంటనే స్పందించాలి..

బాలల భద్రత, విద్య, భవిష్యత్తుకు అత్యంత ప్రాధాన్యం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన ప్రతి కేసును సీరియస్‌గా పరిగణించి, వారి భద్రత, విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా బాలల సంక్షేమం, రక్షణ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, బిక్షాటనకు గురవుతున్న పిల్లల సమస్యలపై అధికారులతో సమీక్షించారు. బాల్య వివాహంపై హెల్ప్‌లైన్ ద్వారా సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు పోలీసులతో కలిసి ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహం జరిగే అవకాశం ఉన్నట్లు నిర్ధారణ అయితే వెంటనే అడ్డుకోవాలని, ఇప్పటికే వివాహం జరిగితే నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచాలని సూచించారు. ఫిర్యాదుపై ఒకసారి చర్యలు తీసుకున్న తర్వాత కేసును వదిలేయకుండా, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఫిర్యాదు చేసిన బాలుడు లేదా బాలిక తిరిగి సంప్రదింపులకు రాకపోతే పోలీసుల సహకారంతో వారిని గుర్తించి ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు.

**పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర :**

గ్రామస్థాయిలో బాల్య వివాహాల నివారణలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే వారు స్వయంగా ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించడంతో పాటు డీసీపీవో కార్యాలయం, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గతంలో నమోదైన బాల్య వివాహాలు, బాల కార్మికులు, బిక్షాటనకు సంబంధించిన పెండింగ్ కేసులను సమగ్రంగా పరిశీలించి, తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితి, పెండింగ్‌కు గల కారణాలతో కూడిన నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

**రక్షించిన పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి :**

బాల కార్మికులు, బిక్షాటనకు గురవుతున్న పిల్లలను రక్షించిన అనంతరం వారి విద్యాభ్యాసానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల కోసం ఎదురుచూడకుండా అధికారులు ప్రోయాక్టివ్‌గా పనిచేసి బాలల హక్కులు, సంక్షేమాన్ని కాపాడాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జెడ్పీసీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట రెడ్డి, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీడబ్ల్యూఓ జరీనా బేగం, డీఎంహెచ్‌ఓ డా. ఏ. శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

## - సైబర్ సెల్ ఎస్సై గిరి మనోహర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి)**

ప్రతి నెల మొదటి బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే 'సైబర్ జాగృతి దివస్' కార్యక్రమంలో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా సైబర్ సెల్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సైబర్ సెల్ ఎస్.ఐ గిరి మనోహర్ రెడ్డి, మరియు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఐ గిరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ,సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహనను పెంచుకోవాలన్నారు.నేడు నసాంకేతికత ఎంతగా పెరుగుతోందో,అదే స్థాయిలో డిజిటల్ మోసాలు కూడా పెరుగుతున్నాయని,ప్రస్తుతం సమాజంలోఎక్కువగా జరుగుతున్న పలు సైబర్ మోసాలపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు.ఇంటి వద్ద నుంచే సులభపద్దతిలో డబ్బు సంపాదించవచ్చని,రేటింగ్స్ ఇస్తే పార్ట్ టైమ్ ఉద్యోగాలిస్తామని చెప్పి పంపే వ్యాట్సాప్,టెలిగ్రామ్ మెసేజ్‌లను నమ్మవద్దని,అపరిచిత యాప్‌ల ద్వారా తక్షణమే లోన్లు ఇస్తామని ఆశచూపే నకిలీ యాప్‌లను డౌన్ లోడ్ చేసుకోవద్దని అవి ఫోన్ డేటాను చోరీ చేసి బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడతాయని,తక్కువ సమయంలో ఎక్కువ లాభాలిస్తామని చెప్పే నకిలీ ట్రేడింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంక్ వివరాలు వ్యక్తి,గత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని,సైబర్ మోసానికి గురైతె వెంటనే ఉచిత హెల్ప్‌లైన్ 1930 కి ఫిర్యాదు చేయాలన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు,సైబర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈనెల 4న,జ్ఞాన సరస్వతి దేవాలయంలో వరలక్ష్మి వ్రతాలు

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ పట్టణ సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈనెల 4న,ఉ: 10:00 గంటలకు శ్రావణమాసం నాలుగోవ శుక్రవారం అష్టమి రోజు మహిళలచే సామూహిక శ్రీవరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు విశ్వనాథం,ఎలిమే ఈశ్వరయ్యలు బుధవారం ఓ ప్రకటన తెలిపారు.సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వేద మూర్తులైన బ్రాహ్మణులచే శుక్రవారం ఉ:10 గంటల నుండి శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వ్రతాల అనంతరం పాల్గొన్న భక్తులందరికీ సామూహిక అన్న ప్రసాద పంపిణీ ఉన్నట్లు వారు తెలిపారు. వ్రతాలలో పాల్గొనే మహిళలు తమవెంట పూజ సామాగ్రిని ఇంటి నుంచే తెచ్చుకోవాలన్నారు.వివరాలకు కోశాధికారి దొడ్ల ఇందు మతిని 9440194513,9441303182 లలో సంప్రదించాలని తెలిపారు.



ప్రజాజ్యోతి
03 గురువారం సెప్టెంబర్, 2026

# రిసర్వే పనులను వేగవంతం చేయాలి

## - భూ హద్దులు, వివరాల నమోదుతో భవిష్యత్ వివాదాలకు చెక్: కలెక్టర్ ఖుష్బూ గుప్తా




**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రిసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం పరిశీలించారు. రిసర్వే పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న ఆమె, గ్రామస్థులు ప్రక్రియకు పూర్తిగా సహకరించాలని కోరారు. రిసర్వే ద్వారా భూముల వివరాలు, హద్దులు స్పష్టంగా నమోదవుతాయని, భవిష్యత్‌లో భూ సంబంధిత వివాదాలను నివారించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన సరైన వివరాలను అధికారులకు అందించాలని సూచించారు.అనంతరం ఖానాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, గుడ్లు, ఇతర పౌష్టికాహారం సక్రమంగా అందుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా.!**

తదుపరి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యుత్, లైటింగ్, ఫ్యాన్ల సమస్యలను గుర్తించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు అంగన్‌వాడీ సిబ్బంది కలెక్టర్‌కు వివరించడంతో, సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయని సర్పంచ్, గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. కలెక్టర్ పర్యటనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్‌రావు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా

## జెండా ఆవిష్కరణ, రక్తదాన శిబిరం..

## అనాథాశ్రమ విద్యార్థులకు పండ్ల పంపిణీ




**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మేడ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడ రామకృష్ణ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన సిద్ధాంతాలే తమకు మార్గదర్శకాలని అన్నారు. ప్రజా సంక్షేమం, ఆదర్శవంతమైన రాజకీయాల కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో మేడ రామకృష్ణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.మరో సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక అనాథాశ్రమ పాఠశాలలోని విద్యార్థులు, చిన్నారులకు పండ్లు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని జనసేన నాయకులు తెలిపారు.పవన్ కళ్యాణ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ప్రజలకు సేవ చేసేందుకు ఆయనకు మరింత శక్తి లభించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పెందం హైందవి రెడ్డి, జిల్లా నాయకులు రాఘవేందర్, చిల్లా జనార్దన్ రెడ్డి, శ్రీవల్లి, కనకదుర్గతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించాలి

## - మహిళలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు: ఎంపీ డీకే అరుణ

## - ప్రారంభ దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్సకు అవకాశం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తే అనేక సందర్భాల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతల కారణంగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. బాలానగర్ మండలంలో మహిళల కోసం బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం శ్రమించే మహిళలు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ముఖ్యంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. వ్యాధి ముదిరిన తర్వాత చికిత్స మరింత క్లిష్టంగా, ఖర్చుతో కూడుకున్నదిగా మారుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించి అనుమానిత కేసులను గుర్తించి, అవసరమైన పరీక్షలు, తదుపరి చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు, ఉచిత లేదా తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాలికలకు హెచ్‌పీవీ టీకాపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, మహిళలు అందుబాటులో ఉన్న ఉచిత స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ పిలుపునిచ్చారు. కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ కుటుంబ బాధ్యతల్లో మహిళలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారని, క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్సకు మెరుగైన అవకాశాలు ఉంటాయని అన్నారు. మహిళలు తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ డీకే అరుణతో పాటు ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ప్రతినిధులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. స్క్రీనింగ్‌లో అనుమానిత కేసులు గుర్తిస్తే వారికి వెంటనే తదుపరి పరీక్షలు, చికిత్స అందేలా రిఫరల్ వ్యవస్థను పటిష్టం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనుమానిత కేసులపై ప్రతి పది రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించి, బాధితులు ఎక్కడ చికిత్స పొందుతున్నారు, వారికి ఎలాంటి సహాయం అవసరమో తెలుసుకుని ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన సహకారం అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 850 మంది ఆశా



కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ స్క్రీనింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. 14 ఏళ్లలోపు పిల్లలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. త్వరలో అన్ని మండల కేంద్రాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేఎస్ రత్నం సేవలు స్ఫూర్తిదాయకం

## మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి

**ప్రజా జ్యోతి:**

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. శివరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి, దిశ కమిటీ సభ్యులు వడ్ల నందు, వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనిల్ యాదవ్, కౌన్సిలర్ స్రవంతి శ్యామ్ రెడ్డి, భరత్ రెడ్డితో పాటు బీజేపీ వికారాబాద్ పట్టణ ఉపాధ్యక్షుడు అంతిరెడ్డొల్ల మల్లారెడ్డి హాజరై కేఎస్ రత్నంకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. కేఎస్ రత్నం లాంటి ప్రజా నాయకులు ప్రస్తుత రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.





# పాము కాటు వేసి మహిళా మృతి

నర్వ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి



తన ఇంట్లో నిద్రిస్తుండగా పాము కాటు వేసి మహిళా మృతి చెందిన సంఘటన బుధవారం నర్వ మండల కేంద్రంలో చోటు చేసుకున్నది  కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి నర్వ గ్రామానికి చెందిన గొల్ల మహేశ్వరి వయసు 35, ఆదివారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తుండగా అర్ధరాత్రి ఏదో విషపురుగు కాటేసినట్లు అనుమానం రాగా వెంటనే నర్వలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్ళగా అక్కడ తాత్కాలిక వైద్యం చేసి జిల్లా ఆస్పత్రికి తరలించారు, అదే రాత్రి జిల్లా ఆస్పత్రికి వెళ్ళగా అక్కడ వైద్యులు   చికిత్స అందించగా ఫలితం లేకపోయింది బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు, మృతురాలు భర్త రవి ముగ్గురు చిన్న ఆడపిల్లలు  ఉన్నారని బంధువులు తెలిపారు, బాధిత పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు, పోస్టుమార్టం అనంతరం శవాన్ని బాధితులకు అప్పగించినట్లు  ఎస్సై రమేష్ తెలిపారు

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- 420 హామీలను అమలు చేయాలని డిమాండ్.. దేవరకద్రలో భారీ ర్యాలీ, నిరసన

దేవరకద్ర, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆల ప్రీతిరెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ, వాటిని తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు.ర్యాలీలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు."హామీలు అమలు చేసే వరకు ఉద్యమం ఆగదు" అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినదించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని నాయకులు తెలిపారు.



# ఆసనాల్లో అద్భుతం.. క్రీడాకారుల ప్రతిభకు పట్టం

- ఘనంగా జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్2026

- క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో పోటీలు దోహదం: ఏపీ మిథున్ రెడ్డి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

మహబూబ్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్2026 పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. యోగాసన భారత్, తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, మహబూబ్‌నగర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆధునిక జీవనశైలిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో అవసరమని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా స్థాయి యోగాసన పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యోగా సాధకులు, యువ క్రీడాకారులు వివిధ యోగాసనాలను అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు పద్మజా రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ నాటరాజ్, డి. హేమసుందర్ మూర్తి, జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్, ప్రధాన కార్యదర్శి కె. సాయి కుమార్, కోశాధికారి యు. సురేష్ తదితరులు పాల్గొన్నారు. పోటీలను విజయవంతం చేసిన క్రీడాకారులు, శిక్షకులు, నిర్వాహకులు, అసోసియేషన్ ప్రతినిధులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

## – మహానేత వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఘన నివాళులు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు.

వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డీసీసీ కోశాధికారి రాజేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, వేముల కృష్ణయ్య, మీడియా సెల్ సీజే బెనహర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పసుల రాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శులు రాములు యాదవ్, ఎం.ఏ. కలీం, కార్పొరేటర్లు షబీర్, ఉమర్ కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, డీసీసీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.




# రెవెన్యూ అంశాలపై తహసీల్దార్లకు పూర్తి అవగాహన ఉండాలి

## - 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జిల్లాలో కొనసాగుతున్న రెవెన్యూ కార్యక్రమాలపై తహసీల్దార్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. తమ మండలానికి సంబంధించిన తాజా గణాంకాలు, సమస్యలు, పురోగతిపై ఎప్పటికప్పుడు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు నిర్ణీత గడువులో అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భూభారతి, సాదాబైనామా, రీసర్వే, నక్షా సర్వే, మీ–సేవా, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, 22ఏ భూములు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. భూభారతి పోర్టల్‌లో 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ఫైళ్లపై నిరంతరం ఫాలోఅప్ చేయడంతో పాటు కోర్టు కేసులకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు.

**సాదాబైనామా దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి:**

సాదాబైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సాంకేతిక కారణాలతో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను లిఖితపూర్వకంగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి మండలంలో అనవసర పెండెన్సీ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**రీసర్వే పనులు వేగవంతం చేయాలి :**

గ్రామాల రీసర్వే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ, ప్రభుత్వ భూముల డిమార్కేషన్‌ను త్వరగా పూర్తి చేయడంతో పాటు తదుపరి దశల కోసం ముందస్తుగా గ్రామసభలు నిర్వహించి ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. రీసర్వే బృందాలతో శిక్షణ పొందిన సిబ్బందిని సమన్వయం చేయాలని, అవసరమైతే అదనపు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించాలని తెలిపారు.

**22ఏ భూములపై ప్రత్యేక దృష్టి:**

22ఏ కింద ఉన్న భూముల్లో వ్యవసాయ, వ్యవసాయేతర భూములను స్పష్టంగా గుర్తించి పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయేతర భూములకు సంబంధించిన డీనోటిఫికేషన్, భూమి స్వభావ మార్పు తదితర ఫైళ్లను 60 రోజులు పెండింగ్‌లో ఉంచకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల విషయంలో నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రజాప్రతినిధుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి:**




ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే భూముల కేటాయింపు, రీసర్వే, ఇతర రెవెన్యూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పునఃపరిశీలన చేపట్టి, ప్రజాప్రతినిధులు అందించే జాబితాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు. అర్హులు, అనర్హులను స్పష్టంగా గుర్తించి నివేదిక సమర్పించాలన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల జాబితాలపై మరోసారి వెరిఫికేషన్:**

ప్రజాపాలనలో దరఖాస్తు చేయని అర్హులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న పోర్టల్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులకు సంబంధించి ఎల్–1, ఎల్–2, ఎల్–3 కేటగిరీల లబ్ధిదారుల జాబితాలను మరోసారి పరిశీలించి వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, ఆర్‌డీఓ నవీన్, గృహ నిర్మాణ శాఖ పీడీ ఉపేందర్ రెడ్డి, మండల తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి మాత ఒడిలో పుట్టి పెరిగిన జాతి బంజారాలు

## - విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ నగరం, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి బ్యూరో):**

బంజారాలు ప్రకృతి మాత ఒడిలో పుట్టి పెరిగిన జాతి అని, చెట్టు, పుట్ట సహా ప్రకృతిలోని ప్రతి అంశం బంజారుల జీవన విధానంలో అంతర్భాగమైందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లోని తిరుమల హిల్స్‌లో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (మహిళా)లో నిర్వహించిన తీజ్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఆయుర్వేద మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థినులు ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించి వివిధ ఆహార పదార్థాలను రుచి చూశారు. కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, “ఒక చేతిలో డిగ్రీ పట్టా, మరో చేతిలో ఉద్యోగ ఆర్డర్ కాపీ పట్టుకుని ఈ కళాశాల నుంచి బయటకు వెళ్లాలి” అనేది తన ఆకాంక్ష అని తెలిపారు. విద్యార్థినుల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని, మంచి ఏది.. చెడు ఏది అనే విషయాలను ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వయసు ఇదేనని అన్నారు.ఇతర విషయాలపై దృష్టి మళ్లించకుండా చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థినులకు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ ఎంట్రెన్స్ టెస్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రభుత్వ విప్ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమత , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ లలిత, కళాశాల ప్రిన్సిపాల్ వాసంతి పిళ్లై, సంతోష్ చౌహాన్, రవి తదితరులు పాల్గొన్నారు.ఖ





# ఒకే చోట అన్ని సేవలు.. బాధిత మహిళలకు భరోసా

## - భరోసా కేంద్రం పోస్టర్‌ను విడుదల చేసిన ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహిళలు, బాలికలు సమస్యలు ఎదురైనప్పుడు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట సమగ్ర సేవలు అందించడమే భరోసా కేంద్రం ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా భరోసా కేంద్రం ద్వారా మహిళలు, బాలికలకు అందిస్తున్న సేవలను వివరించే “భరోసా కేంద్రం ఒకే చోట అన్ని సేవలు” పోస్టర్‌ను బుధవారం ఎస్పీ జానకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రత, రక్షణకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులను లేదా భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. బాధితులకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు వారి సమస్యలను సున్నితంగా అర్థం చేసుకుని అవసరమైన సహాయాన్ని అందించేందుకు భరోసా కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. భరోసా కేంద్రంలో కౌన్సెలింగ్, పోలీస్ సహాయం, వైద్య సహాయం, న్యాయ సలహాలు, పునరావాసం, విద్యఉపాధి సంబంధిత సహాయం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. బాధిత మహిళలు, బాలికలకు మానసిక ధైర్యం కల్పించి, వారు తిరిగి సాధారణ జీవితాన్ని కొనసాగించేలా సహకరించడమే కేంద్రం లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు తమ సమస్యలను దాచుకోకుండా ధైర్యంగా ముందుకు రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. వేధింపులు, హింస, లైంగిక దాడులు లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను లేదా భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. బాధితుల గోప్యతకు ప్రాధాన్యత ఇస్తూ, అవసరమైన సేవలను సమన్వయంతో అందిస్తామని తెలిపారు. ప్రజలకు భరోసా కేంద్రం సేవలపై అవగాహన కల్పించేందుకు పోస్టర్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ప్రతి మహిళ, ప్రతి బాలికకు భద్రత, గౌరవం, న్యాయం అందేలా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ నర్సింలు, భరోసా ఇన్‌చార్జి ఎస్ఐ అరుణతో పాటు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ పౌష్టికాహార వారోత్సవాల

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని పదవ అంగన్వాడి కేంద్రంలో టీచర్ సంధ్య ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పౌష్టికాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు తల్లులు మరియు కాలనీవాసుల కు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అందరూ ఆకుకూరలు పాలు పండ్లు కూరగాయలు అధికంగా మన నిరంతర ఆహారంలో తీసుకోవాలి ఈ విధంగా తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. అదేవిధంగా ఆహారం తీసుకునేటప్పుడు పోషకాహారాలు ఉండడం ముఖ్యమన్నారు. ఆహారమే మన బలం పోషకాహారం మన శరీరానికి ఎంతో అవసరం అన్నారు. పిల్లల ఎదుగుదలకు మరియు పెద్దల ఆరోగ్యానికి పోషకాహారం చాలా కీలకమని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క కుటుంబం ఆరోగ్యానికి ప్రార్ధనత ఇస్తే, ఆరోగ్య భారతదేశం నిర్మాణమే అందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో హబ్ వెంకటమ్మ అంగన్వాడీ టీచర్ హైమావతి తల్లులు పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

## - విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**దేవరకద్ర, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం దేవరకద్ర మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రైతుల కరెంట్ కష్టాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చారని అన్నారు. 2014కు ముందు రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ పరిస్థితి రైతులకు బాగా తెలుసన్నారు. ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి తెలంగాణ చీకటిమయం అవుతుందని చేసిన వ్యాఖ్యలు అబద్ధమని కేసీఆర్ నిరూపించారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది కాలంలోనే విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేశారని తెలిపారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యుత్ డిమాండ్‌పై సరైన అవగాహన లేదని, కరెంట్ సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారని విమర్శించారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ మాట అటుంచితే, అనేక ప్రాంతాల్లో ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా జరగడం లేదని ఆరోపించారు. రైతులకు నీళ్లు, ఎరువులు, పంట బోనస్, విద్యుత్, పంటల కొనుగోలు, పెట్టుబడి సాయం వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన విద్యుత్ వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం సక్రమంగా నిర్వహించడంలో కూడా విఫలమవుతోందని ఆరోపించారు. వెంటనే విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తొలగించి, రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# విద్యుత్ డీఈ గా సుధాకర్ బాధ్యతల స్వీకరణ

## - శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ విద్యుత్ శాఖ డివిజనల్ అధికారిగా ఎం.సుధాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.సుధాకర్ హైదరాబాద్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ ను విద్యుత్ శాఖ ఉద్యోగులు,327 సంఘం నాయకులు ఆయన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ నాయకులు లక్ష్మయ్య,నిరంజన్ యాదవ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సైబర్ మోసాలపై అప్రమత్తతే శ్రీరామరక్ష

## - విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్పీ జానకి..

## - వినాయక మండపాల్లో సైబర్ పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆదేశం

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. సైబర్ జాగృతి దివస్ సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో సుమారు 400 మంది విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ మార్గదర్శకత్వంలో జిల్లాలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. డిజిటల్ చెల్లింపుల సమయంలో యూపీఐ పిన్, ఓటీపీ, ఏటీఎం/సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. అపరిచితులు పంపే లింకులు, క్యూఆర్ కోడ్‌లు, అనుమానాస్పద యాప్‌లను ఉపయోగించకూడదన్నారు. ఆన్‌లైన్ షాపింగ్‌లో నకిలీ వెబ్‌సైట్లు, ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధిక లాభాల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ పెట్టుబడి, ట్రేడింగ్ మోసాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తులు, గ్రూపులు, అనుమానాస్పద యాప్‌లు లేదా లింకులను నమ్మి డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని తెలిపారు.విద్యార్థులు సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు, ఫోన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకింగ్ సమాచారం, ఫోటోలు, లొకేషన్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. బలమైన పాస్‌వర్డ్‌లు, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వినియోగించడంతో పాటు ప్రైవసీ సెట్టింగులను సక్రమంగా నిర్వహించుకోవాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడంతో పాటు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందిస్తే నగదు రికవరీకి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు.

**వినాయక మండపాల్లో సైబర్ అవగాహన పోస్టర్లు :**

అనంతరం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూపొందించిన సైబర్ నేరాలపై అవగాహన కల్పించే ప్రత్యేక వినాయక పోస్టర్లను ఎస్పీ ప్రదర్శించారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రతి వినాయక మండపం వద్ద సైబర్ అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వినాయక మండపాలకు వచ్చే భక్తులు, ప్రజలు పోస్టర్ల ద్వారా సైబర్ మోసాలపై అవగాహన పొందే అవకాశం ఉంటుందని, ప్రతి మండపం సైబర్ భద్రతపై ప్రజలకు సందేశం అందించే వేదికగా మారాలని ఎస్పీ ఆకాంక్షించారు. సైబర్ నేరాల నివారణలో విద్యార్థులు కూడా కీలక పాత్ర పోషించాలని, తాము అప్రమత్తంగా ఉండటంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్, జడ్చర్ల ఇన్‌స్పెక్టర్ కమలాకర్, కళాశాల ప్రిన్సిపల్ సుకన్య, వైస్ ప్రిన్సిపాల్స్ నర్మద, శ్రీనివాసులు, సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్‌కుమార్, డీసీ సిబ్బంది, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

